## జర్నలిస్టులకు అండగా బీఆర్ఎస్ పార్టీ

### మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరేడ్‌మెట్‌లో జరిగిన సమావేశంలో అరుంధతి దవాఖానలో చికిత్స పొందిన జర్నలిస్ట్ ప్రియాంకను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 25: జర్నలిస్టులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం నేరేడ్‌మెట్‌లోని సరస్వతి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో అరుంధతి హాస్పటల్‌లో చికిత్స పొందిన జర్నలిస్ట్ ప్రియాంకను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. గతంలో రెండు సార్లు విలేకరుల సమావేశంలో ప్రెస్ క్లబ్ భవనం నిర్మాణం గుర్తించి జర్నలిస్టులు ప్రస్తావించారని..అందరి సమక్షంలో నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్తామని అన్నారు. జర్నలిస్ట్ ప్రియాంకకు శస్త్ర చికిత్స కోసం ప్రైవేటు హాస్పిటల్‌లో రూ.1.25లక్షలు ఖర్చవుతుందని చెప్పగా.. అరుంధతి హాస్పటల్‌లో ఉచితంగా చికిత్స చేయించామని తెలిపారు. ప్రస్తుతం ప్రియాంక పూర్తి ఆరోగ్యంతో ఉండటం హర్షణీయమని అన్నారు. ఎన్నికల తర్వాత జర్నలిస్టుల ఆరోగ్య పరీక్షల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. అరుంధతి హాస్పటల్‌లో ఉచితంగా గుండె ఆపరేషన్‌తో పాటు అన్ని వైద్య చికిత్సలు ఉచితంగా అందజేస్తున్నామని అన్నారు.

## ప్రజలు ఆర్థికంగా ఎదగాలన్నదే బీఆర్ఎస్ లక్ష్యం



మౌలాలిలో జరిగిన సమావేశంలో బీఆర్ఎస్‌లోకి కండువాకప్పి ఆహ్వానిస్తున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 25 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తున్నదని మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. మోడల్ మార్కెట్‌ను ఏర్పాటుచేసి వినియోగదారులతో పాటు వ్యాపారులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు అన్ని రూట్లలో ఆర్టీసీ బస్‌లు నడిపిస్తామని, ఆధునిక బస్ స్టాపులను ఏర్పాటు చేస్తామని అన్నారు. మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, అల్వాల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజల రక్షణ కోసం పోలీస్ ఔట్ పోస్టులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని కాలనీలలో నేరాల అదుపుకోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. సీసీ రోడ్ల స్థానంలో వైట్ టాపింగ్ రోడ్లను వేస్తామని అన్నారు. ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి ఇప్పటికే సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనారిటీ, క్రిస్టిమన్ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. మల్కాజిగిరిలోని ఏరియా దవాఖానను 100 పడకల స్థాయికి పెంచి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తామని, బస్తీలలో మరిన్ని బస్తీ దవాఖానలు ప్రారంభిస్తామని అన్నారు. కల్యాణ లక్ష్మి- షాదిముబారక్ పథకం ద్వారా ఎన్నిక తర్వాత రూ.2,00,116 ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. రూ.400లకు గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం అందజేస్తామని పేర్కొన్నారు. ఇదే అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు సబితాకిశోర్, శాంతిశ్రీనివాస్ రెడ్డి, సునీతరాము యాదవ్, మీనాఉపేందర్ రెడ్డి, మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్, అనిల్‌కిశోర్, రాముయాదవ్, అమీనుద్దిన్, భాగ్యనందరావు, నేమూరి శ్రీధర్‌గౌడ్, పుదారి రాజేశ్ కన్న, సయ్యద్ మోసిన్, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా శనివారం అల్వాల్ సర్కిల్‌లో మహిళను ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి సర్కిల్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మర్రి లక్ష్మణ్‌రెడ్డి

# మల్కాజిగిరిలో బీఆర్ఎస్ గెలుపు తథ్యం

## రైల్వే గేట్ల వద్ద సమస్యలు పరిష్కరిస్తాం.. కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి : అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, నవంబర్ 25: రైల్వే చక్రబంధం నుంచి ప్రజలకు విముక్తి కల్పించడం కోసం రైల్వేగేట్ల వద్ద ఆర్‌యూబీలను నిర్మిస్తామని మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అలాగే.. పలు ప్రాంతాల్లో జరిగిన సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మల్కాజిగిరి సర్కిల్‌లోని వాజ్‌పేయినగర్, ఉత్తంనగర్, కాకతీయనగర్, ఉప్పరిగూడ, అల్వాల్ సర్కిల్ పరిధిలోని బొల్లారం వద్ద ఉన్న రైల్వే గేట్ల వద్ద ఆర్‌యూబీలు, ఆర్‌ఓబీలను నిర్మిస్తామని హామీ ఇస్తున్నానని అన్నారు. గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆనంద్‌బాగ్, ఉత్తంనగర్ ఆర్‌యూబీలు, వెస్ట్ వెంకటాపురంలోని కల్వర్ట్ వద్ద బ్రిడ్జిల నిర్మాణాలు పూర్తి చేశామని అన్నారు. చరిత్రక మౌలాలి కమాన్‌కు నష్టంకాకుండా రోడ్డును విస్తరించామని, స్థలాలు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించామని అన్నారు. ఓల్డ్ మల్కాజిగిరి పటేల్‌నగర్ నుంచి తార్నాక వైపు వాహనాలు వెళ్లడానికి రోడ్డు ను విస్తరిస్తామని, రైల్వే అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. సఫిల్‌గూడ వద్ద ఉన్న రైల్వే గేటును మూసి వేయడంతో దాదాపు 10 కాలనీల ప్రజ లు ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించామని, ఎన్నికల తర్వాత మొదటి ప్రాధాన్యతగా రైల్వే గేటును తెరిపించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని, కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని అన్నారు. మల్కాజిగిరిలో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మర్రి లక్ష్మణ్‌రెడ్డి, మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మురుగేశ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సురేశ్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, జోలీ రమే శ్, జీకే హన్మంతరావు, అమీనుద్దీన్, భాగ్యనందరావు, నేమూరి శ్రీధర్‌గౌడ్, పుదారి రాజేష్‌కన్న, సయ్యద్ మోసిన్, చిన్నయాదవ్, నిర్మలారెడ్డి పాల్గొన్నారు.



అల్వాల్‌లో మహిళలకు తిలకందిద్ది ఓటు అడుగుతున్న మర్రి మమతారెడ్డి



అల్వాల్ డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

## అభివృద్ధి , సంక్షేమానికే ఓటేయండి



వినాయకనగర్‌లో ప్రచారం చేస్తున్న మర్రి మమతా రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 25: మల్కాజిగిరి నియోజకవర్గంలో అమ లు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని చూసే ఓటేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి అన్నారు. శనివారం వినాయకనగర్, నేరేడ్‌మెట్, తదితర ప్రాంతాల్లో మర్రి లక్ష్మణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు బోనగిరి సురేశ్ యాదవ్‌లతో కలిసి ఆమె.. ఇంటింటికి ప్రచారం చేశారు. ఈసందర్భంగా మర్రి మ మతారెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ప్రజా సమ స్యలను విస్మరించి ప్రజలను మోసం చేసే పార్టీలను గెలిపించవద్దని అన్నారు. హ్యాట్రిక్ విజయం అనంతరం అధికారంలో రాగానే పింఛ న్లు దశలవారీగా రూ.5వేలు పెంచుతామని, రూ. 5లక్షల బీమా, రూ. 400కే గ్యాస్ సిలిండర్, సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మర్రిని గెలిపిస్తే భవిష్యత్‌లో మర్ని అభివృద్ధి పను లు చేస్తామని తెలిపారు. ప్రచారంలో ఏ కాలనీ, ఏ డివిజన్‌కు వెళ్లినా భారీ స్పందన వస్తుందన్నారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని, సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్ట డం ఖాయమన్నారు.



మల్కాజిగిరి మండల ప్రైవేటు స్కూల్స్ కరెస్పాండెన్స్ శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై.. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి లక్ష్మణ్‌రెడ్డి, సర్కిల్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

*– మల్కాజిగిరి, నవంబర్ 25*



ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నేరేడ్‌మెట్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మర్రి లక్ష్మణ్‌రెడ్డి , బోనగిరి సురేష్ యాదవ్, తదితరులు